


# అంతరంగం

*(గత సంచిక తరువాయి)*

**ఈ సంఘటనతో హేమ నన్ను ప్రేమిస్తోందన్న నా నమ్మకం బలపడింది. ఇంక జాగు చేయకుండా హేమకు నా మనసులో మాట చెప్పి వేయాలి అన్న దృఢ నిశ్చయానికి వచ్చేశాను.**

**మరునాడు ఆఫీసు నుండి సాయంత్రం నాలుగున్నరకే వచ్చి హేమ రాకకోసం ఎదురు చూడడం మొదలుపెట్టాను. హేమ వచ్చేవరకు నిమిషం ఒక యుగంలా గడిపాను. మరో పది నిమిషాలకు హేమ రానే వచ్చింది నవ్వుతూ.**

ఇంట్లోకి హేమ అడుగు పెట్టగానే అమాంతం హేమను కౌగిలించుకున్నాను. హేమ ఏమీ అడ్డు చెప్పలేదు. గుండె దడదడ లాడుతుండగా, జీరబోయిన గొంతుకతో.

"నీ పొందుకోసం నా శరీరంలోని ప్రతి అణువు ప్రాకులాడుతోంది. నువ్వు లేకుండా నేనుండలేను" అని అనగలిగాను. హేమ తొణకలేదు, బెణకలేదు. "అది సరే గోపాలం. ముందు నన్ను వదులు. ఎవరైనా చూస్తే బాగుండదు" హేమ మాటలు విన్నాక ఆమెను నా బాహుబంధాల నుండి వదిలిపెట్టి మామూలు మనిషిని అయ్యాను. హేమ నవ్వుతూనే "ఈ మాట ఎన్నాళ్ళ నుంచి చెప్పాలనుకుంటున్నావు? నా దగ్గర నీకెందు కింత దాపరికం" అని వేళాకోళం చేసింది. వాళ్ళ పిన్ని బాబయ్యలతో సిటీకి వెళ్ళాలని, తక్కిన విషయాలు రేపు మాట్లాడుకోవచ్చని చెప్తూ ఎప్పటిలాగా కిలకిలా నవ్వుతూ నాకు టాటా చెప్పి నిమిషంలో మాయమైంది.

హేమ దర్శనం నాకు మరునాడు కలుగలేదు. వాళ్ళ పిన్ని బాబాయి ఆ రోజున వెళ్ళిపోతారని చెప్పింది. అందువల్ల బిజీగా ఉంటుందని సరిపెట్టుకున్నాను. కాని, ఆ మరునాడు హేమ మా ఇంటికి రాలేదు. నాకు కూడా వాళ్ళ ఇంటికి వెళ్ళడం ఆ పరిస్థితుల్లో మంచిది కాదనిపించింది. హేమకి ఆలోచించు కోడానికి కొంత టైము ఇవ్వడం మంచిదని పించింది. తప్పకుండా మా పెళ్ళికి తను ఒప్పు కొంటుందన్న ప్రగాఢమైన నమ్మకం నాలో

**ఎన్.ఎస్.ఎన్. మూర్తి**

ఉండనే ఉంది. ఈసారి రాగానే తన ప్రేమను తప్పక తెలియజేస్తుందని, ఆ శుభఘడియ కోసం ఎదురుచూస్తూ ఆ రోజంతా మనసులో ఆనందమైన ఊహలు రేకెత్తుతూ ఉంటే గాలిలో తేలుతూ గడిపాను.

మరునాడు యథాప్రకారం హేమ రానే వచ్చింది. అదే నవ్వు, అదే సందడి. హేమ భుజం గట్టిగా పట్టుకుని సోఫాలో కూర్చో పెట్టాను. "హేమా! రెండు రోజులు నువ్వు రాకపోయేటప్పటికి ఎంతగా బెంగపడ్డానో నీకు తెలియదు. క్షణం ఒక యుగంగా గడిపాను. అవును ఇంతకీ మన విషయం మీ నాన్నగారికి, అమ్మగారికి చెప్పావా? వారిద్దరు మన పెళ్ళికి ఒప్పుకొనే ఉంటారు. అయినా ఆ శుభవార్త నీ ద్వారా విందామని నా మనస్సు ఉవ్విళ్ళూరు తోంది" అన్నాను. హేమ ఫకాలున నవ్వి "నువ్వు ఎంత వెర్రివాడివి గోపాలం! నువ్వు ఏవో లేనిపోనివి ఊహించుకుంటున్నావు. మా అమ్మానాన్నలతో నీ ప్రేమ విషయం చెప్పాల్సిన అవసరం నాకు కనబడలేదు".

"అంటే నీ ఇష్టాన్ని వాళ్ళిద్దరూ కాదనరన్న ధైర్యంతో వాళ్ళకు నువ్వు చెప్పలేదు. అవునా?"

"అదేం కాదు. అసలు నేనెన్నడూ ఆ దృష్టితో నిన్ను చూడలేదు. నిన్ను ఒక మంచి స్నేహితుడుగానూ, నా శ్రేయోభిలాషిగానూ నేను భావించాను. ప్రేమికుడుగా ఎన్నడూ తలచలేదు".

నా ప్రక్కన పెద్ద బాంబు పేలినట్టు ఫీలయ్యాను. నా కాళ్ళ క్రింద భూమి క్రుంగి పోతున్నట్టు నా తల తిరుగుతున్నట్లు అనిపించింది.

"హేమా!" అని పెద్దగా అరిచాను.

"ఏమైంది నీకు గోపాలం? అంత పెద్దగా అరిచావు. ప్రక్కింటివాళ్ళకు కూడా నీ అరుపు వినబడి ఉంటుంది".

"హేమా! నువ్వు చెప్పేదంతా అబద్ధం. నన్ను ఏడిపించటానికి అలా అన్నావు. అవునా? నాకు తెలుసు నువ్వు నన్ను ప్రేమిస్తున్నావని. ఇది ముమ్మాటికి నిజం".

"కాదు, అది ముమ్మాటికి అబద్ధం" అని హేమ చెప్పిన సమాధానం విని నిరుత్తరుడయ్యాను.

"మరి నీ చేష్టలకు, మాటలకు అర్థం ఏమిటి? ఎప్పుడూ నా సాన్నిధ్యంలోనే ఉండి, నాకు సహాయపడాలని మనసారా కోరుకుంటు న్నానని అనేకసార్లు నాతో అన్నావు. నేను ముద్దు పెట్టుకున్నప్పుడుగానీ, నిన్ను గట్టిగా కౌగలించుకున్నప్పుడుగానీ ఏ విధమైన అభ్యంతరం చెప్పలేదు. పైగా అవి నీకిష్ట మైనట్లు సంతోషంగా కనబడ్డావు. కిలకిలా నవ్వావు. ఆఖరుకు నా పడకగదిలో నేను ఒంటరిగా పడుకుని ఉన్నప్పుడు నా మంచం మీద నా దగ్గరగా కూర్చుని ఇచ్చకాలు పలికే దానివి. చెదిరిన నా జుట్టుని సరిచేసేదానివి. వీటంతటికి అర్థమేమిటి? అవి నా మీద నీకు ప్రేమ ఉన్నట్లు తెలియజేయడం కాదా? అసలు కారణం నేను హరిజనుడనే కదా నువ్వు పెళ్ళికి ఇష్టపడడం లేదు?"


"అదేం కాదు. మా నాన్నకు నాకు కులాల వివక్షత లేదని నీకు బాగా తెలుసుగా. నేను నిన్ను ఒక ఆప్తుడైన స్నేహితుడిగానే భావించాను. నాకు కాబోయే జీవిత భాగస్వామిగా నిన్ను నేను ఎన్నడూ ఊహించుకోలేదు. ఒకవేళ నువ్వు అలా అపోహపడితే నేను దానికి బాధ్యురాలను కాదు" అనేసి తనకు ఇంట్లో అర్జెంటు పని ఉందని చెప్పి నాకు టాటా చెప్పి వెళ్ళిపోయింది హేమ.

ఎవరో నన్ను తాటిచెట్టు ఎత్తుకు తీసుకునిపోయి, అక్కడి నుండి అమాంతంగా నేలమీదకు పడేసినట్లు అయింది నా పని. అయోమయ పరిస్థితిలో కొంతసేపు చలనం లేకుండా ఉండిపోయాను. మనసు కూడా మొద్దుబారిపోయింది. కొన్ని క్షణాలు బుర్ర పని చేయడం మానేసింది. రాత్రి అన్నం సహించ

## స్త్రీ

ఉష్ణం ప్రాకి
మెదడులో న్యూరాన్సు
ఎనర్జయిజ్ అయ్యాయి..
స్విచ్ వేసినంత వేగంగా
నేస్తం కట్టిన తొలి రోజులెలా ఉన్నాయో
ఇప్పటికీ అలానే ఉంది
మన పరిచయ సౌభాగ్యం!
పరిమళం పరిమళంగానే
స్నేహం స్నేహంగానే
ప్రయాణిస్తున్నాయి..
నువ్వు ముగ్ధ మనోహర మాలికవు
జలపాతపు హోరువు
స్త్రీ జాతి గర్వపడే మోము
పారిజాత పుష్పంలోని హృదయం
నేస్తమా!
ఇక నేనే ఆడదాన్నీ కించపరచను
నువ్వు నేర్పిన ప్రేమపాఠాల్లో
మానవాళి మనుగడ ఇమిడి ఉంది..
స్త్రీ జాతి సున్నితత్వం వెల్లివిరిస్తోంది!

- గుడిమెట్ల గోపాలకృష్ణ





## కరీనాకి కాంప్లిమెంట్

ఇటీవల 'దేవదాస్' లాంటి భారీ చిత్రాన్ని నిర్మించిన దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీ కరీనా కపూర్ నటించిన 'ఛమేలి' సినిమా చూసి ఆమెని తెగ మెచ్చుకున్నాడట. ఆ సినిమాలో కరీనా నటన చూసే త్వరలో తను తీయబోతున్న 'బాజీరావ్ మస్తానీ' సినిమాలోకి హీరోయిన్‌గా తీసుకున్నట్లు చెప్పాడు భన్సాలీ. 'మరి మాధురీదీక్షిత్‌ని కూడా తీసుకున్నారట కదా! ఇంతకీ మెయిన్ రోల్ (మస్తానీ) ఎవర'ని అడిగితే అది సినిమా చూసిన తరువాతే అంటూ దాటవేశాడు. మెయిన్‌రోల్ మాధురీదీక్షిత్ కివ్వబట్టే ఆ కోపం తగ్గించడం కోసం ఇలా కరీనాని భన్సాలీ పొగుడు తున్నాడంటూ బాలీ వుడ్ జనాల గుసగుసలు.

లేదు. కంటికి నిదుర కరువయింది. ప్రపం చంలో నాకెవరూ లేరని, నేను ఒంటరివాడి నయిపోయానన్న భావన కలిగింది. తెలియ కుండానే దుఃఖం నన్ను ఆవహించింది. పెద్దగా ఏడ్చాను. కళ్ళ నుండి బొటబొటా నీళ్ళు కారాయి.

మరునాడు నేను ఆఫీసుకు సెలవుపెట్టి ఇంట్లోనే ఉండిపోయాను. మనస్సంతా హేమ ఆలోచనలతో నిండిపోయి ఉంది. అన్నం ముట్టుకో బుద్ధి వేయలేదు. మంచం మీద పడుకునే ఉండిపోయాను. ఏదో మిణుకుమన్న ఆశ నాలో ఇంకా ఉండిపోయింది. హేమ ఏదో టైమ్‌లో మా ఇంటికి వచ్చి తను చెప్పినదంతా అబద్ధమని, ఊరికే నన్ను ఏడిపించటానికి అలా ప్రవర్తించిందని, నాకు క్షమాపణ చెప్పి తన ప్రేమ వెల్లడిస్తుందని, ఆ క్షణం కోసం ఎదురు చూస్తూ గడిపాను. కాని నా ఆశ అడియాసే అయింది. మరునాడు శంకరంగారు మాత్రం మా ఇంటికి వచ్చారు. తన రీసెర్చి పని అయిపోయిందని, థీసిస్ రాయడం కోసం అనంతపూర్ వెళ్ళడానికి నిశ్చయించుకున్నానని చెప్పారు. ఇంక రెండు రోజుల్లో ప్రయాణం ఉంది కాబట్టి ఆ రోజున మధ్యాహ్నం వారి ఇంటికి భోజనానికి ఆహ్వానించారు.

ఎప్పటిలాగే సీతమ్మగారు అడిగి అడిగి మరీ వడ్డించారు. శంకరంగారు కూడా ఎంతో ఆదరణతో నన్ను చూశారు.. వారి ప్రవర్తనలో ఏమీ మార్పు లేదు. నాకు హేమకు మధ్య జరిగిన సంభాషణ గురించి పాపం వారికేమీ తెలియదు. హేమ ప్రవర్తనలోనూ ఏమీ మార్పు కనబడలేదు. నేను భోజనం చేస్తున్నప్పుడు ఏవో కబుర్లు చెప్తూ నన్ను నవ్వించటానికి ప్రయత్నిస్తూనే ఉంది.


భోజనాలయ్యాక శంకరంగారి దగ్గర, సీతమ్మగారి దగ్గర సెలవు తీసుకున్నప్పుడు హేమ కలుగచేసుకుని "గోపాలంగారూ! మీ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోండి" అని అంటూ నాకు వీడ్కోలు పలికింది.


శంకరంగారి కుటుంబం బెంగుళూరు వదిలిపెట్టి వెళ్ళిపోవటంతో నా జీవితంలో ఏదో పెద్ద వెలితి ఏర్పడింది. హేమ దర్శనం లేకపోవటంతో నేను నిజంగానే పిచ్చివాడినై పోయాను. అస్తమానం నా కళ్ళముందే హేమ ఉన్నట్టు తోచేది. ఆమె నవ్వులోని కిలకిలా రావాలు ఇంకా నా చెవుల్లో పడుతున్నట్లే అనిపించేది. కడుపునిండా తిండి తిని చాలా రోజులయింది. కంటికి నిద్ర కరువ యింది. మనిషిని చిక్కిపోయాను. కళ్ళ క్రింద నల్లని వలయాలు ఏర్పడ్డాయి. నాకు తెలియ కుండానే నేను దేవదాసునయిపోతానేమో అన్న భ్రమ కలిగింది. ఒంటరితనం భరించలేక అమ్మను అర్జెంటుగా రమ్మని ఉత్తరం రాశాను. అమ్మ నన్ను, నా పరిస్థితిని చూసి హతాశురాల యింది. మనసులో దాచుకోలేక వచ్చిన మరునాడే అమ్మకు జరిగినదంతా చెప్పేశాను. అమ్మకు కూడా హేమ మనస్తత్వం అర్థం కాలేదు. కాలమే నా సమస్యకు పరిష్కారం చెప్తుందని అమ్మ నన్ను ఓదార్చింది.

శంకరంగారు బెంగుళూరు వెళ్ళి నెల దాటుతున్నా వారి వద్ద నుండి ఒక్క ఉత్తరమైనా రాలేదని నేను అనుకుంటున్న వేళ ఒకరోజు పోస్టులో ఒక శుభలేఖ వచ్చింది. తీరా చదివిన తర్వాత నేను పెద్ద షాక్‌కు గురయ్యాను. అది హేమ పెళ్ళి శుభలేఖ. కవర్‌లో శంకరంగారు రాసిన ఒక ఉత్తరం కూడా జతపర్చబడింది. పని వొత్తిడిలో ఉత్తరం రాయలేకపోయానని, హేమ పెళ్ళికి తప్పక రావాలని పదే పదే రాశారు.

ఎప్పటికైనా హేమ మనసు మార్చుకుం టుందని, నా ప్రేమను అంగీకరిస్తుందని నాలో మిణుకు మిణుకుమని ఉన్న ఆశ హేమ పెళ్ళి శుభలేఖ తుడిచిపెట్టివేసింది.

పెళ్ళికి వెళ్దామని ముందు అనుకున్నా,





## 22న రవీనా పెళ్ళి!

ఫిబ్రవరి 22న తన పెళ్ళి జరుగబోతోందని రవీనాటాండన్ చెప్పింది. అతి కొద్ది మంది శ్రేయోభిలాషుల సాన్నిహిత్యంలో జరగబోతున్న ఈ పెళ్ళి కోసం రవీనా ప్రత్యేకంగా ఓ డిజైనర్‌ని నియమించి మరీ డ్రెస్ తయారు చేయించిందట. 'పెళ్ళి తరువాత సినిమాల్లో నటిస్తావా?' అనడిగితే "సినిమా మనిషిని పెళ్ళి చేసుకుంటుందే అందుకు. సినిమాల్నొదిలి నేనెక్కడికెళ్తానండీ?" అంటూ ఎదురు ప్రశ్నించింది. ఏదేమైనా ముందుగానే విషెస్ చెబుదామా?

పెళ్ళిరోజులు దగ్గరపడే కొద్దీ నా మనసులో బాధ ఎక్కువయింది. "ఏ మొహం పెట్టుకుని పెళ్ళికి వెళ్తావు?" అని నా అంతరాత్మ పదే పదే ప్రశ్నించింది. ఆ ప్రశ్నకు నా దగ్గర సరైన సమాధానం లేకపోవడంతో పెళ్ళికి వెళ్ళలేక పోయాను. కాని, అతి కష్టంమీద గ్రీటింగ్ రాసి ఒక కార్డును పోస్టులో పడేశాను.

ఎలాగూ హేమ పెళ్ళి చేసుకుంది. కాబట్టి ఆమెను మర్చిపోయి పెళ్ళి చేసుకోమని మా అమ్మ తొందరపెట్టింది. తెలిసున్న వాళ్ళతో నాకు మంచి సంబంధం చూడమని చెప్పింది. ఎంత మందో చదువుకున్న అందగత్తెల ఫోటోలను వారు నాకు చూపించారు. కట్న కానుకలు బాగా ఇస్తారని నాకు ఆశ చూపించారు. నాకు పెళ్ళి చేసుకునే ఉద్దేశ్యం లేదని నిష్కర్షగా వాళ్ళతో చెప్పేశాను. వాళ్ళు నా మొండి వైఖరికి విసిగిపోయి మళ్ళీ సంబంధాల గురించి నా దగ్గర ఎత్తడం మానేశారు. కాని, అమ్మ మాత్రం పెళ్ళి చేసుకోమని మొర పెడుతూనే ఉంది. "నువ్వు ప్రేమించిన పిల్ల పెళ్ళి చేసుకుంది. ఇంక నువ్వు పెళ్ళి చేసుకో నని భీష్మించుకుని కూర్చోవడంలో అర్ధ మేమిటి?" అని పదే పదే గుచ్చిగుచ్చి అడగడం మొదలు పెట్టింది. "హేమ నన్ను ప్రేమించడం లేదని చెప్పింది. అందువల్ల ఆ పిల్ల పెళ్ళి చేసుకుంది. కాని, నా విషయం అలా కాదు. హేమను నేను మనసారా ప్రేమిం చాను. నా ప్రేమ పవిత్రమైనది. ఇంకో పిల్లను పెళ్ళి చేసుకుని నా ప్రేమను కళంక పర్చలేను" అని అమ్మకు నిష్కర్షగా చెప్పేశాను. ఆజన్మ బ్రహ్మచారిగానే నా జీవితం గడిపేయా లన్న నా అభీష్టాన్ని అమ్మకు తెలిపాను. తను ఈ పరిస్థితుల్లో చేయగలిగినదేమీ లేదనుకుందో ఏమో అమ్మ నా పెళ్ళి గురించి మాట్లాడ్డం కొంత కాలం మానివేసింది.

ఒకనాడు ఆఫీసు పనిమీద హోసూరు వెళ్ళి ఇంటికి రాత్రి ఏడు గంటలకు చేరుకున్నాను. గుమ్మం దగ్గరకు చేరగానే ఒక అమ్మాయి ఎవరో మా అమ్మతో కబుర్లు చెప్తోంది. మధ్య మధ్య కిలకిలా నవ్వుతోంది. ఆ గొంతుక, ఆ నవ్వు ఎక్కడో విన్నట్లు తోచింది. కాని ఆ అమ్మాయి ఎవరో వెంటనే నా మనసుకు తట్టలేదు. గుమ్మంలో నన్ను చూసిన అమ్మ "ఒరేయ్ గోపాలం! మన ఇంటికి వచ్చిన అతిథి ఎవరో తెలిస్తే ఎగిరి గంతేస్తావు" అంది. ఇంతట్లో ఆ అమ్మాయే నా వైపు చూసి "హాయ్ గోపాలం! ఎలా ఉన్నావు?" అంటూ నవ్వుతూ పలకరించింది. హేమను చూడగానే నా మనస్సు ఆనందంతో నిండిపోయింది. కాని, ఆ ఆనందం ఒక్క క్షణమే నిలిచింది. హేమ మరొకరి భార్య అయిందన్న నిజం మనసుకు తాకగానే నాలో నిగూఢంగా దాగివున్న బాధ మళ్ళీ పైకి వచ్చింది. "నీ దయ వల్ల బాగానే ఉన్నాను హేమా!" అని అంటూ హాలులోనికి అడుగు పెట్టాను. ఇద్దరం సోఫాలో కూర్చున్నాము. మా అమ్మ కాఫీ తెస్తానంటూ వంటింట్లోకి వెళ్ళింది. కొన్ని క్షణాలు మౌనమే రాజ్యమేలింది. జరిగిపోయిన సంఘటనలు నా స్మృతిపథంలో మెలగ సాగాయి. హేమ కూడా తన ఆలోచన లతో తను ఉన్నట్టుంది. అమ్మ కాఫీ కప్పులతో ప్రత్యక్షమవ్వగానే మళ్ళీ మేమి ద్దరం మా ఆలోచనలకు అడ్డుకట్ట వేశాము. మా అమ్మ మాకు కాఫీ అందించే లోపల చటుక్కున లేచి హేమ "కాఫీ తీసుకో గోపాలం!" అంటూ కప్పు నాకందించి తనూ తాగడం మొదలు పెట్టింది.

ఇంతలో అమ్మ పక్కవీధిలోని గుడికి వెళ్ళివస్తానని చెప్పి వెళ్ళింది. ఆవిడ ఏ ఉద్దేశంతో వెళ్ళినా నేను, హేమ ఒంటరిగా మాట్లాడుకోవటానికి అవకాశం చిక్కింది.

అమ్మ వెళ్ళగానే హేమే సంభాషణ మొదలుపెట్టింది.

"ఎందుకిలా అయ్యావు గోపాలం?"

"నేనేమయ్యాను?"

"నువ్వు బుకాయించకు. మీ అమ్మ గారు నాకన్ని విషయాలు చెప్పారు. నీ మట్టుకు నువ్వు ఏదో ఊహించుకుని, నీ ప్రేమను నేను తిరస్కరించానని భావిం చడం ఎంతవరకు సమంజసం? పైగా జరిగిన సంఘటనలను నిరంతరం తల్చు కుంటూ నీకు నువ్వు స్వయంగా నరకాన్ని సృష్టించుకోవడం, అమ్మగారి మనసును కష్టపెట్టడంలో నీ ఉద్దేశ్యమేమిటి? ఈ అర్థంలేని ప్రవర్తనతో నువ్వు ఏమి సాధించాలని అనుకుంటున్నావు?" అని అంటూ నన్ను నిలదీసింది హేమ.

"ఏదీ సాధించాలని నేను అనుకోవడం లేదు. ఎవరినీ తప్పుపట్టడం లేదు. నేను నిన్ను మనసారా ప్రేమించాను. నువ్వు నా ప్రేమను తిరస్కరించినా నా ప్రేమ పవిత్రమైనదని నేను త్రికరణ శుద్ధిగా నమ్ముతున్నాను. ఆ ప్రేమకు నేను ద్రోహం తలపెట్టలేను". **(ఇంకావుంది)**